విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 30 మార్చి 2025 | 8 పేజీలు

సోషల్ మీడియాలో
వికృత క్రీడ

- మితిమీరిన పోస్టుల ట్రోలింగ్స్
- మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు
- రోజురోజుకు పెరుగుతున్న అసత్య ప్రచారాలు
- పోలీసులు కఠినంగా వ్యవహరించుకుంటే శాంతి భద్రతలకు విఘాతం
- డీఎస్పీకి క్రైస్తవ సంఘాలు, దళిత నేతలు ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : నేటి ఆధునిక కాలంలో కులం, మతం అనే భావోద్వేగ అంశాల్లో అసత్య ప్రచారం ఘోరంగా విస్తరించింది. సోషల్ మీడియాలో పెడుతున్న చిన్న చిన్న సందేశాలు పెద్ద వివాదాలు మారుతున్న సంఘటనలు చోటు చేసు కుంటున్నాయి. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే పలు పోస్టు, వీడియోలు నేడు సెకన్లలో వ్యాపిస్తున్నాయి. నిజానిజాలు తెలుసుకోకుండా ప్రజలు వీటిని నమ్మి ఫార్వర్డ్స్ చేయటం వలన సమాజంలో అశాంతి సృష్టిస్తున్నారు.

ఈ మాయా ప్రపంచంలో సముద్రమంత మంచి ఉంటే ఆకాశమంత చెడు ఉందని పెద్దలు చెబుతూనే ఉంటున్నారు. ఎల్లలు లేని సోషల్ మీడియా ప్రపంచంలో ట్విటర్(ఎక్స్), ఫేస్‌బుక్, యూట్యూబ్, టెలిగ్రాం, వాట్సాప్, ఇన్‌స్టా వేదికలను జనాభాలో 70 శాతం మేర వినియోగంలో ఉన్నారు. మనిషి బుర్రలోని ఆలోచనలు విచిత్ర రూపంలో తాండవిస్తుంటాయి. స్మార్ట్‌ఫోనూ మనదే వేలూ మనదే అని బాధ్యత, నిబంధనలు మరిచి ప్రవర్తించే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. సమాచారాన్ని, సృజనాత్మకతను, నైపుణ్యాలను పంచుకోవాల్సిన సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో వికృత చేష్టలు, విపరీత పోకడలు ఎక్కువైపోయాయి. ఇవి కొందరి మనోభావాలను దెబ్బతీస్తుంటే మరికొందరు సున్నిత మనస్కులు కుంగిపోతున్నారు. కొంతమంది ప్రాణాలు తీసుకున్న వాళ్లూ ఉన్నారు. సోషల్ మీడియాతో ప్రయోజనాలు ఎన్నో ఉన్నా ప్రమాదాలు కూడా తక్కువేమీ కాదని రుజువవుతూనే ఉంది.

ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో విపరీతమైన పోకడలు కనిపిస్తున్నాయి. ఇష్టానుసారం పోస్టులు విచ్చలవిడిగా కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి విషయంలో సోషల్ మీడియాలో వికృతంగా మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మిగతా 2 లో ...

పీఎం మోడీతోనే సమాఖ్య స్ఫూర్తికి విఘాతం

- పేదల రాజ్యం - ఎర్రజెండాతో సాధ్యం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ విమర్శ

విశాలాంధ్ర-కొండపి : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. స్థానిక పొదిలి రోడ్‌లోని సీపీఐ కార్యాలయంలో శనివారం సీపీఐ మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ నియోజకవర్గ సమావేశంలో ఎంఎల్ నారాయణ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తుందని విమర్శించారు. రాష్ట్రాల పరిధిలోని వ్యవసాయం విద్య , వైద్యం తదితర రంగాలను బలవంతంగా కేంద్రం అధీనంలోకి తీసుకుంటుందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా కార్పోరేట్ కంపెనీల దగ్గర సంపద పోగుపడుతుందన్నారు. ఫలితంగా నిరుద్యోగం,సామాన్యుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్య సూత్రాలకు వ్యతిరేకంగా అధికార కేంద్రీకరణ పెరగటం దేశం ఎదుర్కొంటున్న సవాళ్లలో కీలకమైన అంశం అన్నారు. ఒకే భాష పేరుతో జాతీయ విద్యా విధానం, ఒకే విధమైన ఆహార అలవాట్లు ,సాంస్కృతిక ఆచార వ్యవహారాల పేరుతో ప్రజల మధ్య మిగతా 2 లో ...

బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసమే
టీడీపీ ఆవిర్భావం

- మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమే స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీని ఆర్భవించటం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం కార్యాలయంలో టీడీపీ 43వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రేపల్లే టీడీపీ కార్యాయలంలో పార్టీ జెండాను రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి మంత్రి అనగాని సత్యప్రసాద్,ఎంపీ టి.కృష్ణ ప్రసాద్‌లు పూలమాలవేసి ఘనంగా

మిగతా 2 లో ...

బంగారు బాల్యం.. భేష్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : గ్రామాల్లోనూ... మండలాల్లోనూ... డివిజన్లలో నూ... జిల్లా కేంద్రం లోనూ... మొత్తంగా... జిల్లావ్యాప్తంగా... గత 7 నెలలుగా వినిపిస్తున్న పేరు “బంగారు బాల్యం” ప్రకాశం జిల్లాలో అమలవుతున్న ఈ కార్యక్రమం డిసెంబరులో సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులోనూ ప్రతిధ్వనించింది. ముఖ్యమంత్రి సైతం మెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా స్కోచ్ అవార్డును సైతం కైవసం చేసుకుంది. శనివారం ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్కోచ్ నిర్వాహకుల చేతుల మీదగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఈ అవార్డును అందుకున్నారు. తద్వారా యావత్ దేశాన్నీ ‘ బంగారు బాల్యం ‘ ఆకర్షించింది .. ప్రతి ఒక్కరికీ చర్చనీయ అంశంగా మారింది.

కలెక్టర్ మానస పుత్రిక :-

జిల్లా కలెక్టరుగా ఏ.తమీమ్ అన్సారియా గత ఏడాది జూన్ 27 వ తేదీన బాధ్యతలు చేపట్టారు. భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు ఉన్న జిల్లాపై అవగాహన కోసం జూలై నెలలో ఆమె విస్తృతముగా క్షేత్రస్థాయిలో మిగతా 2 లో ...

వికృత క్రీడ

మొదటి పేజీ తరువాయి

పోస్టులు ట్రోలింగ్స్ చేయటం కనిపిస్తుంది. తాజాగా బాపట్ల మండలానికి చెందిన ఓ వ్యక్తి పాస్టర్ ప్రవీణ్ మృతిపై వాట్సాప్ గ్రూపులో పెట్టిన పోస్ట్‌లో మతాన్ని రెచ్చగొట్టేలా ఉందని బాపట్లలోని అంబేద్కర్‌వాదులు, దళితసంఘాల నేతలు, క్రైస్తవులు బాపట్ల డిఎస్పి రామాంజనేయులుకు వినతి పత్రం అందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గతంలో బాపట్ల మండలం నందిరాజుతోట గ్రామంలో క్రైస్తవులు హిందువులకు మధ్య తలెత్తిన వివాదమంలో పోలీస్ స్టేషన్లో చాలా కాలం పాటు పంచాయతీ జరిగింది. ఎట్టికేలకు పోలీసులు రెవిన్యూ అధికారులు రెండు వర్గాలను శాంతింపజేసి వివాదాన్ని చాకచక్యంగా సద్దుమణిగించారు. ఇటువంటి ఘటనలు జిల్లాలో ఏదో ప్రాంతంలో తరచూ జరుగుతూనే ఉన్నాయి. సోషల్ మీడియాను మానవ మనుగడను మెరుగుపరుచుకోడానికి, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి వేదికలుగా చూడకుండా తమ వికృత చేష్టలకు ప్లాట్‌ఫాంలుగా కొంతమంది భావిస్తున్నారు.

– సోషల్ మీడియా అనేది ప్రపంచంలో అత్యంత ప్రజా దరణ పొందిన కమ్యూనికేషన్ మార్గం. సోషల్ మీడియా వాడకం విపరీతమైన తర్వాత సామాజిక, భావోద్వేగ, మానవ సంబంధాలు, కుటుంబ బంధాలు పలుచబడిపోయాయి. సోషల్ మీడియాలోని అధిక శాతం మంది బాధితులు బయటకు చెప్పుకోకుండా కుమిలిపోతుంటారు. కొందరు తేలికగా వదిలేస్తారు. అందువల్ల చట్టాన్ని ఆశ్రయించే వాళ్ల సంఖ్య కూడా బాగా తక్కువగా ఉంటోంది. పెద్ద ఇబ్బంది ఎదురైతే గానీ చట్టాన్ని ఆశ్రయించడం లేదు. చట్టపరంగా శిక్షలు పడినప్పుడే సోషల్ మీడియా వల్ల ప్రతికూలతలు తగ్గుతాయని సూచిస్తున్నారు. సోషల్ మీడియా, సైబర్ క్రైంలను ప్రతి క్షణం గమనిస్తూ పోస్టు, కామెంట్లు పెట్టే వారిని ట్రోలింగ్ చేసే వారి పోకడలను అరికట్టేలా చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసమే

టీడీపీ ఆవిర్భావం

నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవరం,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఆనాడు పెట్టిన తెలుగుదేశం పార్టీ చరిత్ర తిరగరాసిందనీ,బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించడమే కాక మహిళలను రాజకీయంగా చైతన్యవంతం చేసిన పార్టీ టీడీపీ నన్నారు.జనత వవస్త్రాలు,రెండు రూపాయల కిలో బియ్యం,పక్కాఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలు తీసు కొచ్చి చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ తెలుగు ప్రజలకు మరింత సేవ చేసిందని,హైటెక్ సిటీని నిర్మించి విజన్ - 2020తో రాష్ట్ర భవిష్యత్తునే మార్చిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు.యువనేత లోకేష్ పార్టీ కార్యక ర్తలకు అండదండగా నిలిచి రూ.ఐదు లక్షల బీమాను కృలించారని,నారా లోకేష్ నాయకత్వంలో ఏ ప్రాంతీయ పార్టీ సాధించలేనటువంటి కోటి మంది సభ్యత్వాన్ని టీడీపీ సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పంతాన్ని మురళీధర్ రావు,గోగినేని పట్టారా రామారావు,నల్లూరి అజయ్ కుమార్,జీవి నాగేశ్వరరావు,పంతాని సాయి,తాడి పర్తి మల్లికార్జునరావు, పంతగాని ప్రేమలత చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు శ్రీపతి ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రకాశం జిల్లా ప్రజలకు కొండేపి నియోజకవర్గ ప్రజలకు శ్రీపతి ప్రకాశం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,శ్రీపతి సతీష్ కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి సంయుక్త ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఉగాది పండగ పర్వదినం నుండి రైతులు పాడి పంటలతో ప్రజలు,కాంగ్రెస్ నాయకులు అష్టైశ్వర్యాలతో ఆయురా రోగ్యాలతో ఈ తెలుగు సంవత్సరం నుండి విరజిల్లాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా కొండేపి నియోజకవర్గంలోని కొండేపి మండలంలో జాళ్ళపాలెం మన మఠం తిరునాళ్ళ అంగరంగ వైభవంగా జరగాలని తిరునాళ్ల కు సంబంధించి ప్రభుత్వం అన్ని వసతులు భద్రత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండలం లోనీ కటకానిపల్లి గ్రామ పొలాల్లో జూదం ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను శనివారం దోర్నాల పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామ శివారులో పొలాల్లో జూదం ఆడుతు న్న వారిపై తమ సిబ్బందితో దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 9700 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

పీఎం మోడీతోనే సమాఖ్య స్ఫూర్తికి విఘాతం

మొదటి పేజీ తరువాయి

వైషమ్యాలను బిజెపి ప్రభుత్వం రగిలిస్తుందన్నారు . సీపీఐ దశాబ్దాలుగా పోరాటాలతో పేద ప్రజలకు , రైతాంగానికి అండగా ఉండి సాగు భూమిని , నివేశన స్థలాలు అందించిన ఘనత సిపిఐ కి దక్కుతుందన్నారు. కేంద్రం సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్మి కుల హక్కులను ప్రభుత్వం కాల రాస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు అమ్ముతున్నారని విమర్శించారు. దళితులు , మైనారిటీలు, ఆదివాసీలు తదితరులు అణగారిన వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయని తెలిపారు . అడవులను సైతం ఖాళీ చేయించి కార్పొరేట్ కంపెనీలకు ధారా దత్తం చేస్తున్న ప్రభుత్వ విధానాలను సీపీఐ ఎదుర్కొంటుందన్నారు. పేదలకు , అణగారిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్రం కాలరాస్తుందన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే వీరారెడ్డి

మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మార్చి 23వ తేదీ నుంచి అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14వ తేదీ వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. సిపిఐ నియోజకవర్గ మహాసభ కొండపిలో, జిల్లా మహాసభలు దర్శిలో, ఆగస్టు నెలలో పదివేల మందితో సీపీఐ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో సీపీఐ ఆధ్వర్యంలో

నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి నివేశన స్థలాలు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10వ తారీఖున కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దీనికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరు అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండలం కార్యదర్శి జి బాలకోటయ్య, టంగుటూరు మండ లం కార్యదర్శి వై ప్రభాకర్ , సింగరాయకొండ మండలం కార్యదర్శి బాలాజీ రెడ్డి, పొన్నలూరు మండలం సీపీఐ కార్యదర్శి గులాం తో పాటు ఆరు మండలాల శాఖ కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బంగారు బాల్యం..భేష్

మొదటి పేజీ తరువాయి

పర్యటించారు. ఈ క్రమంలో జిల్లాలో, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతుండడాన్ని గమనించారు. ఇలాంటి బాలికలలో పోషకాహార లోపాన్ని గుర్తించారు. అదే నెల 27వ తేదీన ఒంగోలులోని బాల సదన్, శిశుగృహను కూడా కలెక్టర్ సందర్శించారు. ముద్దులొలికే పాలబుగ్గల చిన్నారులు తల్లిప్రేమకు నోచుకోలేక, తండ్రి ఆదరణ లభించక అనాధలుగా ఉండడాన్ని చూసి చలించిపోయారు. ఒక స్త్రీగా, ఇద్దరు బిడ్డల తల్లిగా ఉన్న ఆమె హృదయం ద్రవించింది. పసిబిడ్డలను ప్రేమతో ఎత్తుకొని హత్తుకున్నారు. జిల్లా పరిపాలనా అధికారిగా ఉన్న ఆమెకు తన ప్రధమ కర్తవ్యం ఏమిటో బోధపడింది. బాల్య వివాహాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న ప్రకాశం జిల్లాను ఈ రుగ్మతతోపాటు పోషకా హార లోపం నుంచీ, బాల కార్మిక సమస్యల నుంచీ విడిపించి, ప్రతి బిడ్డ బాల్యం బంగారు మయం చేయాలని తలపోశారు. ఆమె మదిలో మెదిలిన ఈ ఆలోచనకు “బంగారుబాల్యం” అని నామకరణం చేశారు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి !. వెన్నుతట్టి ప్రోత్సహించారు నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ.కైలాష్ సత్యార్థి !. అంతే... వీరిరువురి ప్రత్యక్ష సమక్షంలో కలెక్టర్ ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో ఆగస్టు 29న బంగారుబాల్యం కార్యక్రమాన్ని లాంఛ నంగా ప్రారంభించారు.

ఇంతకీ... ఏమిటీ ఈ స్కోచ్ అవార్డు :

స్కోచ్ అనేది ఒక ప్రైవేట్ స్వతంత్ర సంస్థ. ఈ స్వతంత్ర సంస్థ అందించే పురస్కారాలను ఉన్నత పౌర గౌరవంగా అభిప్రాయపడతారు. సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా నాయకత్వం, పరిపాలన, సేవలు తదితర అంశాలలో వ్యక్తులు, ప్రాజెక్టులు, సంస్థల సామర్థ్యానికి, అవి అమలు చేస్తున్న వినూత్న విధానాలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటిస్తుంది. అవార్డుకు ఎంపిక చేయటానికి స్కోచ్‌లో ప్రత్యేక జ్యూరీ కూడా ఉంటుంది.

అవార్డు ఎలా దక్కిందంటే :

పరిపాలనాపరంగా జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న బంగారు బాల్యం కార్యక్రమం గురించి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఈ సంస్థకు ప్రతిపాదనలు పంపించారు. ఈ కార్యక్రమ నేపథ్యము, లక్ష్యాలు, అమలు చేస్తున్న తీరు, క్రమంగా సాధిస్తున్న పురోగతిని స్కోచ్ సంస్థ ప్రతినిధులకు వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ వివరించారు. కలెక్టర్ ప్రజెంటేషనుతో పాటు పబ్లిక్ ఒపీనియన్, నిపుణుల ఓటింగును కూడా ఈ సంస్థ పరిగణనలోకి తీసుకుని అవార్డుకు ఎంపిక చేసింది. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు వచ్చేలా ‘ బంగారు బాల్యం ‘ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కలెక్టరును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

గిద్దలూరు సబ్ జైలు తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులోని సబ్ జైల్ ను ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ .భారతి తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలను ఉంచే రూములను, అందులోని సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆహార పదార్థములను మరియు సరుకుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విచారణలో ఉన్న ఖైదీలతో జైల్ లో అందుతున్న సదుపాయాల గురించి అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. వారిపై ఉన్న కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ మానవ విలువలను కాపాడుకోవాలన్నారు .కేసుల నుండి బయటకు వచ్చినవారు క్రమశిక్షణతో మెలగాలన్నారు. స్వతహాగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి, వారి కేసులను వాదించటాని ఉచితంగా లాయర్‌ను న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా పొందవచ్చు అని అన్నారు. వారికి అరెస్టు, బెయిల్ మరియు ఉచిత న్యాయ సహాయం గురించి తెలియ జేశారు. జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంఛార్జి సెక్రటరీ యస్.హేమలత, గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్, సబ్ జైల్ సూపరిండెంట్ యు .లింగారెడ్డి, న్యాయవాది ఎం. పిచ్చయ్య , ఎం.ఎ.రైడర్ బాబు ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, సబ్ జైలు సిబ్బంది మరియు విచారణలో ఉన్న ఖైదీలు పాల్గొన్నారు.

టీడీపీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ స్థాపన నేపథ్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ వేడుక శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఆ పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ప్రజాస్వామ్య విలువలను, తెలుగు జాతి గౌరవాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ జెండాను తొలిసారి 1982లో ఆవిష్కరించారు. పసుపు పచ్చని రంగులతో, మధ్యలో హృదయ ఆకృతి కలిగిన ఈ జెండా, రైతు, కార్మిక, విద్యార్థి, మధ్యతరగతి ప్రజలకు మార్గదర్శకంగా నిలు స్తుందని నందమూరి తారక రామారావు ప్రక టించారు. పసుపు రంగు తెలుగు జాతి సాంప్ర దాయాన్ని, పచ్చని రంగు అభివృద్ధిని తెలియ పరుస్తుందని చెప్పారు. ఈ వేడుకలో అమడసాని కేశవరెడ్డి, నన్నసాని యయాత్రి, పాలపర్తి నారా యణరావు, ధోనపాటి మోహన్ రెడ్డి, చందలూరి కాసయ్య, వెంకట సుబ్బయ్య, కాలువ నరసయ్య, కాలువ సాలేం రాజు, పడుచూరి మోష, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను, ప్రజల పట్ల పార్టీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర – తాళ్లూరు: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా టీడీపీ ఏర్పడినదని ఆపార్టీ దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్‌లు అన్నారు. తాళ్లూరు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆమె దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్ టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ లు మాట్లాడుతూ సామాజిక పెన్షన్, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు వంటి అనేక సంక్షేమ పథకాలు టిడిపి పార్టీలోనే ప్రారంభమయ్యాయని గుర్తు చేసారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు ఆయన ఆశయ సాధనకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కేక్ ను కట్ చేసి పంచి పెట్టారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, పార్టీ అధ్యక్షుడు ఓబుల రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, ఇడమకంటి శ్రీనివాస రెడ్డి, శాగం కొండా రెడ్డి, మానం రమేష్ బాబు, పెద కాలేషా వలి, గొల్లపూడి వేణుబాబు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాచకొండ వెంకట రావు, తూము శివ నాగి రెడ్డి, గొంది రమణా రెడ్డి, వంగపల్లి నాగేశ్వర రావు, చాట్ల దానీ, కైపు రామ కోటి రెడ్డి, కైపు నాగార్జున రెడ్డి, పాశం సూరిబాబు (పెద్దన్న), పిన్నిక రమేష్ , యాతం శ్రీనివాస రెడ్డి, చిలకల అంజమ్మ, సుజాత, కళ్యాణ్, మీరామొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు. బొద్దికూరపాడు, తూర్పుగంగవరంలతో పాటు పలు గ్రామాలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక నాయకులు జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

బేస్తవారిపేటలో...

విశాలాంధ్ర – బేస్తవారిపేట : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సూచనలతో తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బేస్తవారిపేటలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో....

విశాలాంధ్ర–ఒంగోలు: తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో, బడుగు–బలహీనవర్గాలకు అండగా నిలిచేందుకు మహానాయకుడు అన్న నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా తెదేపా కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి నేతలు, కార్యకర్తలు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెదేపా జెండా ఆవిష్కరించి, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హర్షాతిరేకాల మధ్య జరిపారు.

టిడిపి జిల్లా కార్యాలయంలో....

టిడిపి జిల్లా కార్యాలయంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి హాజరైయ్యారు. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మరియు మాగుంట శ్రీనివాసుల రెడ్డి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం పార్టీ నేతలతో కలిసి నూకసాని బాలాజీ జెండా ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా లిమాగుంట శ్రీనివాసుల రెడ్డిలి మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ స్థాపనతో తెలుగు ప్రజలకు గౌరవం పెరిగింది. ఈ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి. కష్టకాలంలోనూ పార్టీని నిలబెట్టిన కార్యకర్తల పట్టుదల అభినందనీయం. మనమందరం కలిసి పార్టీకి మరింత బలం చేకూర్చాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడా సుజాత, జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ వై.వి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అడకా స్వాములు, షేక్.కరీముల్లా, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరుబోయిన గంగరాజు యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల శ్రీను, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుమర్తి హగ్గయ్య రాజు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి నాళం నరసమ్మ, రాష్ట్ర రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల విభాగ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ అధికారి ప్రతినిధి శాసనాల వీర బ్రహ్మం, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి వెంకటేశ్వర్లు, ఒంగోల్ పార్లమెంట్ కార్యదర్శులు కేశన శేషమ్మ, గంగవరపు పద్మావతి, సంగా తిరుపతిరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, బీరం అరుణారెడ్డి, రెడ్డెమ్మ, బీసీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బెల్లా శ్రీనివాసరావు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ బడే సాహెబ్, సీనియర్ నాయకులు నల్లూరి అశోక్, 20వ డివిజన్ అధ్యక్షులు బి.హరిబాబు, బీసీ సాధికార జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పందిళ్లపల్లి శ్రీనివాసరావు, బీసీ సాధికార రాష్ట్ర ముదిరాజ్ సంఘ సభ్యులు ఈర్ల విజయ్ కుమార్ రాజు, చట్టాడ శ్రీ వైష్ణవ రాష్ట్ర బీసీ సాధికార సభ్యులు తిరువనవల్లి లక్ష్మీనారాయణ, బిసి సాధికార దర్శి నియోజకవర్గ రజక సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా సాంస్కృతి విభాగ అధ్యక్షులు వెన్నా బోడి రెడ్డి, సాంస్కృతి విభాగ కమిటీ సభ్యులు చల్లా నాగేశ్వరమ్మ, అంగలకుర్తి నరసింహం, రామకృష్ణ, తాత ప్రసాద్, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, తెదేపా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భవన్‌లో...

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఆదేశాలమేరకు ఘనంగా నిర్వహించిన టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు. ముఖ్య అతిథిగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి హాజరయ్యారు. టీడీపీ జెండా ఎగురవేసిన అనంతరం ఎన్టీఆర్ మరియు దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి మాగుంట నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో...

విశాలాంధ్ర–యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ ఆశీస్సులతో విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయకత్వంలో 43 సంవత్సరాలుగా తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ కు పూలదండతో తెలుగుదేశం రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు, అభిమానులకు. ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో :–

యర్రగొండపాలెం పట్టణంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ సెంటర్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి గజమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీడీపీ శ్రేణులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన టీడీపీ జెండా వద్ద ఎరిక్షన్ బాబు జెండా ఆవిష్కరణ చేశారు. పుల్లలచెరువు సెంటర్ నందు గల ఎన్టీఆర్ కృష్ణుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఎరిక్షన్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దోర్నాలలో...

విశాలాంధ్ర–పెద్ద దోర్నాల : రాష్ట్ర టీడీపీ కార్యాలయం మరియు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు , మండల కేంద్రమైన దోర్నాల లోని టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ. కార్యక్రమంలో షేక్ మా బు, బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, వల్లపు నేనీ కాశయ్య, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, ఇరకసాని దేవయ్య యాదవ్, షేక్ సమద్, షేక్ ఇస్మాయిల్, షేక్ మౌలాలి, హుజూర్ భాష, చెంచయ్య, పఠాన్ ఖాన్, దేవయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చురుగ్గా వెంకట్రామయ్య స్వామి తిరునాళ్ల ఏర్పాట్లు

విశాలాంధ్ర –తాళ్లూరు: తాళ్లూరులో అవతరించిన అవధూత వెంకట్రామయ్య స్వామి తిరునాళ్లకు ఆదివారంనిర్వహించేందుకు ఏర్పాట్లు చురుకుగాసాగున్నాయి. నెల్లూరు జిల్లా జమీందారీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా పని చేసిన, గ్రామ పంచాయతీ వ్యవస్థాపకులైన తాళ్లూరు గ్రామసుంకిరెడ్డిపాలెంకు చెందిన ఇడమకంటి చినకోటిరెడ్డి కుమారుడు వెంకట్రామిరెడ్డి తత్వవేత్త. ప్రజలకు కాలజ్ఞానాన్ని బోధిస్తువుండేవారు. పేదలకు తనవంతు సహాయసహకారాలు అందిస్తూ ఉండేవారు. రైతులకోసం రజానగరం పంటకాలువను నిర్మింపజేసి సాగు నీటి వసతి ఏర్పాటుకు కృషి చేశారు. ప్రజలకు బ్రహ్మంగారి కాల జ్ఞానం బోధిస్తూ ఉండేవారు.

తన మరణంను ముందుగా చెప్పి ఆదే రోజు....

మృతి చెందటంతో .....వెంకట్రా మిరెడ్డి అందరూ దైవసమానునిగా బావించారు. అవధూత వెంకట్రామయ్య స్వామిగా ప్రజలు ఆరాధిస్తూ ఆయన సమాధిపై శివాలయాన్ని నిర్మించి ప్రతి ఏటా ఉగాది పండుగ రోజు తిరునాళ్ల నిర్వహిస్తున్నారు. సంతానం లేని వారు ఆలయంకు వెళ్లి పూజలు చేయ టం వల్ల సంతానం కలగటంతో ఈ ప్రాంతంలో అనేక మందికి వెంక ట్రామయ్య పేర్లు పెట్టకోవటం ఆన వాయితీగా ఉంది. అవధూత వెంకట్రా మయ్య 88వ వార్షిక వేడుకలు ఆదివారం ఉగాది పండుగ రోజున ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



ఆవుల శ్రీధర్ రెడ్డికి సన్మానం



విశాలాంధ్ర – బేస్తవారిపేట : బేస్తవారిపేట మండల వైసీపీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మోక్ష గుండం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఆవుల శ్రీధర్ రెడ్డిని ఎంపీపీ వేగినాటి ఓసూ రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎంపీపీ నివాసం వద్ద ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మండల వైసీపీ నేతలు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి, విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

రంజాన్ తోఫా ఎక్కడ....?

○ పండుగ కానుకలను మరిచిన కూటమి ప్రభుత్వం

○ ఎన్నికలకు ముందు సొంత నిధులతో ఇంటింటికి తోఫాలు పంపిణీ

○ ఒక్క పథకం అందటం లేదని వాపోతున్న పేదప్రజలు

విశాలాంధ్ర- ఒంగోలు: రాష్ట్రంలో ఎక్కడ రంజాన్ తోఫాను కూటమి ప్రభుత్వం పంపిణీ చేసిన దాఖలాలు లేవు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆనందంతో పండుగలు చేసుకోవాలి అనే ఉద్దేశంతో ముస్లింలకు రంజాన్ మాసం లో రంజాన్ తోఫా , హిందువులకు బియ్యం, బెల్లం, నెయ్యి, గోధుమపిండి, వంట నూనెతో కూడిన కిట్లను, అలాగే క్రిస్మస్ కు క్రిస్టియన్లకు బియ్యం, బెల్లం, నెయ్యి, నూనెతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఆ సమయంలో ప్రజలు పండుగలను ఆనందంతో చేసుకున్నారు. ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఒక్క

పండుగకు కూడా కానుకలు ఇచ్చిన దాఖలాలు లేవు. ప్రజలు పండుగలను ఆనందంతో కాకుండా, భారంగానే చేసుకున్నారు. అయితే 2024 ఎన్నికల ముందు టిడిపి నాయకులు సొంత నిధులతో రంజాన్ తోఫా తో పాటు గా, ముస్లింల ఇంటింటికి చికెన్ ను కూడా పంపిణీ చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పండుగల సందర్భాలలో ఎటువంటి కానుకలు పంపిణీ చేయలేదు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో పండగ ఎలా చేసుకోవాలంటూ పేద ముస్లింలు వాపోతున్నారు.

ఒక్క పథకము అందటం లేదు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పథకము అందటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఫోటోపై ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను ప్రారంభించారు. నెల నెల పింఛన్లు అందుతున్నాయే తప్ప, ఉచిత గ్యాస్ కు సంబంధించిన నగదు సక్రమంగా బ్యాంకు అకౌంట్‌లలో జమ కావడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 9 నెలల కాలంలో ఒక్క పథకం అమలు కాలేదని, ఒక్క రూపాయి తమకు రాలేదని మహిళలు కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అమ్మకి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 15 వందలు, 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీకి పింఛన్ వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నారు.

నియోజకవర్గ ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు

-దర్శి ఎమ్మెల్యే బుచేపల్లిశివప్రసాద్

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రకాశం జిల్లా ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడద్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలందరూ పాడి పంటలతో ఆయువు ఆరోగ్యాలతో సిరి సంపదలతో తుల తుగాలని భగవంతున్ని ప్రార్ధిస్తున్నామన్నారు.

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు: ఈ ఉగాది పండుగతో మీ జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పండగ మీకు శుభం కలిగించి అష్టైశ్వర్యాలు, భోగా భాగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటునట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. ప్రజలందరూ ఉగాది పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలియ చేశారు.

వైవీ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు: పార్లమెంట్ సభ్యులు శ్రీ వై.వి సుబ్బారెడ్డి కుటుంబాన్ని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి శనివారం పరామర్శించారు. వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల స్వర్గస్తులైనందున ఒంగోలులోని వారి స్వగృహం నందు వై.వి సుబ్బారెడ్డి ని మరియు వారి కుటుంబ సభ్యులను ఎంపి పరామర్శించారు. నగర మేయర్ గంగాడ సుజాత,అయినాబత్తిన ఘన శ్యామ్,తాతా ప్రసాద్ ఉన్నారు.అలాగే ఇటీవల ఒంగోలు నగరం త్రోవగుంట లోని పి.డి.సి.సి బ్యాంక్ మాజీ చైర్మన్ కందే శ్రీనివాసు రావు సతీమణి శ్రీమతి కందే ఝాన్సీ రాణి అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

యల్లేష్‌కు నంది అవార్డు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పేద ప్రజలకు సేవ చేయడంలో ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల గ్రామానికి చెందిన. దోర్నాల ఎంపీపీ భర్త గుమ్మ పద్మజా యల్లేష్‌కు నంది అవార్డును బహుకరించారు. హైదరాబాద్‌లో జరిగిన .మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ పి.శిరీష రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ ప్రతిభా పురస్కారాలు- 2025 లో భాగంగా ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన ధీరజ్ శ్రీకృష్ణ ఫౌండేషన్ పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా ఫౌండర్స్ గుమ్మా పద్మజ యల్లేష్ యాదవ్ కు బంగారు నంది అవార్డు ని బహుకరించారు. సినీ నటులు బాబు మోహన్ ,మరియు యాక్టర్ సూర్య లు చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై వారికి ఈ అవార్డుతో పాటు గోల్డ్ మెడల్ అందజేసి ఘనంగా సన్మానించారు. గుమ్మ పద్మజా ఎల్లేష్ ఈ అవార్డు రావడం ఎంతో అభినందనీయమని తెలియజేశారు. మా సేవా సంస్థ తరఫున ప్రజలకు సేవలు అందించేందుకు, ఇంకా ముందుకు మంచి మంచి సేవలు అందిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. 43 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీ నిలబడిందంటే అది కార్యకర్తల త్యాగఫలమేనని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా చంద్రబాబు, లోకేష్ అండగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల

అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, అగ్రహారం సర్పంచ్ చిన్న మస్తాన్, మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, పల్లపోతు రమేష్ బాబు, పల్లపోతు వెంకట్రావు, నేలపాటి బ్రహ్మయ్య చౌదరి, సన్నమూరి నరసింహ, ఉన్నం శ్రీనివాసరావు, మండలంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఉగాధి పురస్కారాలకు అరుణ,అంకమ్మరావు ఎంపిక

విశాలాంధ్ర-ఒంగోలు: రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది సాహితీ పురస్కారాలకు ఈ ఏడాది ప్రకాశం జిల్లా నుంచి నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) గౌరవాధ్యక్షురాలు

శ్రీమతి తేళ్ళ అరుణ ,కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావులు ఎంపిక కావడం సంతోషదాయకం అని నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు కళామిత్ర మండలి ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి ఒక ప్రకటనలో తెలిపారు.నిరంతర సాహితీ సేవలు, పురస్కారాలతో అంకమ్మ రావు , సాహితీ, సమాజసేవలతో అరుణ చేస్తున్న కృషికి ప్రభుత్వ గుర్తింపు, పురస్కారం లభించటం ముదావహమని ఆమె పేర్కొన్నారు. రేపు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పురస్కారాలు అందుకోనున్నారు. నాగభైరవ సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, డా భూసురపల్లి వెంకటేశ్వర్లు,శ్రీ కృష్ణ దేవరాయ సాహితీ సంస్థ అధ్యక్షులు శ్రీ కుర్రా ప్రసాద్ బాబు, ఎక్స్ ఎమ్ పి పి నాళం నరసమ్మ,న ర సం కోశాధికారి బీరం అరుణ,న ర సం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ మున్నంగి, ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి,యు.వి.రత్నం,నెమ్మాని సీతారామమూర్తి,కె.బాలకోటయ్య, ఓరుగంటి ప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు

ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని ర్యాలీ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపురం డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్, పట్టణ క్రైస్తవులు ఆధ్వర్యంలో శనివారం ఉదయం భారీ ర్యాలీని నిర్వహించారు. కాలేజీ రోడ్లో గల తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చ్ దగ్గర నుండి పట్టణ పురవీధుల గుండా సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు శాంతియుత ర్యాలీని పట్టణ క్రైస్తవులు నిర్వహించారు. కోర్టు సెంటర్లో కొద్దిసేపు మానవహారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాలపై దాడి చేసిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలి అని క్రైస్తవులు పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవులు ఎప్పుడు శాంతిని కోరుకుంటారని వారు అన్నారు, ఈ ర్యాలీలో పాస్టర్స్అసోసియేషన్ డివిజన్అధ్యక్షులు నందిగం ఫ్రాంక్లిన్, పట్టణ అధ్యక్షులు పాస్టర్ పులుకూరి ఆంద్రూస్, పాస్టర్లు మంచి ఏలియా, పులుకూరి అమృతేజ్, నిరీక్షణ, పాస్టర్ విజయ్ భాస్కర్, 16 వ వార్డు కౌన్సిలర్ దారి వేముల హర్షిత బాబి, 11వార్డు కౌన్సిలర్ ఉత్తంకుమార్, ఆనంద్ ఎలీషా, జోనా తాను, అబ్రహం, విలియం, ప్రభాకర్, ఆదాం, సంద్రపాటి కాలేబు, చాట్ల డేనియల్, రూబేను, లిడియమ్మ, 400 క్రైస్తవులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలకు ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర - బేస్తవారిపేట : బేస్తవారిపేట గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఇంటి పన్ను వసూలు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం పంచాయతీలో ఇంటింటికి తిరిగి ఇంటి పన్ను వసూలు చేశారు. పంచాయతీలోని ప్రజలు సిబ్బందికి సహకరించి ఇంటి పన్నును చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ఎస్ఐ నాగరాజు

విశాలాంధ్ర-కొమరోలు : స్థానిక ఎస్సై నాగరాజు మానవత్వం చాటుకున్నారు. శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపుతప్పి ఓ వ్యక్తి క్రింద పడ్డాడు. అటువైపు నుంచి వెళ్తున్న కొందరు గమనించి ఎస్ఐ నాగరాజుకు సమాచారం అందించారు. హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ నాగరాజు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి గాయపడ్డ వ్యక్తిని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత గాయపడ్డ వ్యక్తి కుటుంబ సభ్యులకు ఎస్ఐ నాగరాజు సమాచారాన్ని చేరవేశారు.

టీడీపీ ప్రజల పక్షం

ఎమ్మెల్యే కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది మొదలు ప్రజల పక్షాన నిలిచిందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలోనూ, పట్టణంలోని అన్ని వార్డులలోనూ తెలుగుదేశం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరించి ర్యాలీగా చీరాల బస్టాండ్ సెంటర్‌లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - సంతనూతలపాడు : ఎస్సీలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సంతనూతలపాడు ఎమ్మెల్యే కుమార్ పేర్కొన్నారు. ఒంగోలులోని మంగమూరు రోడ్డులోని సంతనూతలపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ తన నివాసము నందు శనివారం పి యం అజయ్ పథకం క్రింద సంతనూతలపాడు నియోజకవర్గంలోని 14 మంది స్వయం సహాయక సంఘములోని ఎస్సీ మహిళ లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణం మంజూరైనా 22,5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ వెలుగు కోఆర్డినేటర్ విజయమ్మ ఏపిఎంలు కాకుమాను సుబ్బారావు బి నరేంద్ర కుమార్ ఎం రాజ్యలక్ష్మి, పి బాబురావు, సీసీలు టిడిపి పార్టీ మండల పార్టీ అధ్యక్షుల్లు గొట్టిపాటి రాఘవరావు, మండవ జయంత్ , బాబు తెళ్ళ మనోజ్ కుమార్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ

పన్ను బకాయిలు చెల్లించాలి



విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ మునకు 2024-2025 ఆర్థిక సంవత్సరము వరకు బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ, బాపట్ల వారు వారి విద్యలయ భవనముల ఆర్ట్స్ కాలేజి, బాపట్ల పబ్లిక్ స్కూల్, బాపట్ల ఉమెన్సు ఇంజనీరింగ్ కాలేజి,ఫార్మసి కాలేజి, పాలిటెక్నిక్ కాలేజి తాలుకు చెల్లించవలసిన 17 అసెస్మెంట్లకు కలిపి ఆస్తి పన్ను బకాయి క్రింద రూ. 1,05, 23,942లు బాపట్ల పురపాలక సంఘమునకు చెల్లించాలని మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి తెలిపారు.ఈ విషయమై కాలేజీ మేనేజ్‌మెంట్‌ను పలుమార్లు సంప్రదించి వారి అనుమానములను ప్రభుత్వ ఉత్తర్వులు ఆధారముగా రాతపూర్వకముగా నివృత్తి చేశామన్నారు. అయినప్పటికినీ పన్ను చెల్లించనందున మూడు రోజులలో చెల్లించాలని తెలిపామన్నారు. ఆవిధంగా చేయని యెడల ఆ యా ప్రాంతములలోని వస్తు సామాగ్రిని జప్తు చేస్తామని తెలియజేస్తూ నోటీసులు సంబంధిత అనుభవదారునకు జారీచేశామ కమిషనర్ తెలిపారు.

ప్రజల సమస్యలను తెలుసుకోవటానికే పల్లెనిద్ర

- ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజల చెంతకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు,హెల్మెట్, సీట్‌బెల్ట్‌ను ధరించడం వలన కలిగే రక్షణ పలు విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకుపచ్చే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి పల్లె నిద్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ ఆపై స్థాయి అధికారులు పాల్గొంటారు. ఈ కార్యక్రమం జిల్లాలో ప్రతి శుక్రవారం రాత్రి నిర్వహిస్తారు. బాపట్ల మండలంలోని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న దేవుదు మాన్యంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, సిఐ రాంబాబు, బాపట్ల రూరల్ స్టేషన్ పరిధిలో బర్తిపూడి గ్రామంలో రూరల్ సిఐ శ్రీనివాసరావు వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని వృక్ష నగర్‌లో ఎస్సై భాగ్యరాజ్‌లు పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలోని ఇతర పోలీస్‌స్టేషన్ల పరిధిలలో సం బంధిత పోలీస్ అధికారులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. గ్రామంలోని పరిస్థి తు లు, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలు ,సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, శక్తీ యాప్ మహిళలకు ఏవిధంగా అండగా ఉంటుంది తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్న పల్లె నిద్ర కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామాల పరిధిలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్త కుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకునేందుకు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్లు 100/112లకు కాల్ చేసి సమాచారం అందించాల న్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

తెలుగుజాతి కీర్తి ప్రదాత ఎన్టీఆర్

విశాలాంధ్ర - బల్లికురవ : ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారి కీర్తి పతాకను చాటిచెప్పిన ఘనాపాటి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని మండల తెలుగుదేశం పార్టీ నేతలు కీర్తించారు.శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామ గ్రామాన తెలుగు దేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తున్న సమయంలో తెలుగు దేశం పార్టీ స్థాపించి, అధికారంలోకి తెచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కు తుందన్నారు.తెలుగువాడి సత్తాను దేశ నలుమూ లలకు చాటి చెప్పిన ఏకైక నాయకుడు నంద మూరి తారక రామారావు అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవంను మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు నల్ల పనేని రంగయ్య చౌదరి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతవరంలో మండల నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ ఆధ్వర్యంలో, సూరవరపు పల్లెలో గ్రామ అధ్యక్షులు కోయ సతీష్, శరత్ బాబు, ఆధ్వర్యంలో, పోలూరులో బాపట్ల పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు రాయపాటి సీతయ్య ఆధ్వర్యంలో, పూనూరులో వరద బాబు, వంకాయలపాటి సుబ్బారావు, ఈరపనేని వాసు ఆధ్వర్యంలో యనమదలలో సింగ్ చంద్రశేఖర్, విజనంపాడులో వజ్జా సుబ్బరామయ్య, చింతపల్లిపాడులో కర్లపూడి నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఆవి ర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగు జాతి మేలుకొల్పడానికి, బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి, పేదవానికి పట్టెడు అన్నం పెట్టడం కోసం,శ్రామికుల కష్టానికి తగిన ఫలితాన్ని ఇవ్వడం కోసం, మహా నీయుడు తారకరామారావు చేత ఆవిర్భవిం చిన పార్టీ టీడీపీ అని అన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, దొడ్డ అప్పారావు, మహి శ్రీనివాస్, దరువూరి వీరయ్య చౌదరి, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ కొండల రాయుడు, సతీష్, గండు వీర శంకర్రావు, గండు గోపి కృష్ణ, నిమ్మల సాంబశివరావు, పోపూరి సాంబశివ రావు పోపూరి హనుమంతరావు, నర్రా చంద్రశేఖరరావు, సాది నేని రంగారావు, సాదినేని సుధీర్,సోమేపల్లి బాబు, సూరి శెట్టి సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు

మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ ఎల్. ఎస్తేరమ్మ అధ్యక్షతన కౌన్సిల్ హోల్‌లో శనివారం జరిగింది. సమావేశంలో అజెండాలో పొందుపరిచిన అభివృద్ధి పనులకు సంబంధించిన 20 అంశాలను మున్సిపల్ ఆర్‌ఐ అర్జున్‌రావు కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు.సభ్యులు ఎటువంటి అభ్యంతరాలు తెలపకపోవడంతో అభివృద్ధి అంశాలను కౌన్సిల్ ఆమోదించినట్లు చైర్పర్సన్ తెలిపారు. సమావేశంలో కమిషనర్ రవీంద్ర,కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ఖచ్చితమైన సమాచారంతో

ఓటరు జాబితాను రూపొందించాలి

విశాలాంధ్ర - అద్దంకి : ఖచ్చితమైన సమాచారంతో ఓటరు జాబితాను రూపొందించాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్ విజయ జ్యోతి కుమారి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఓటరు నమోదుపై బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈఆర్‌ఓ మాట్లాడుతూ తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారుచేయాలన్నారు. చనిపోయిన వారి వివరాలను వారి ఇళ్లకు వెళ్లి మరణ ధ్రువీకరణ పత్రం పరిశీలించి వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిం చాలన్నారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రైతులు క్రమం తప్పకుండా

భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రైతులు భూసార పరీక్షలను క్రమం తప్పకుండా చేయించాలని తద్వారా భూమి సాంద్రతను,పంట దిగుబడిని పెంచుకునే సామర్థ్యాన్ని కలిగించుకునే అవకాశాలను మెరుగు పరుచుకోవచ్చని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు.వ్యవసాయ కళాశాలలో ఐసిఏఆర్ ఎస్సి సబ్ ప్లాన్‌లో భాగంగా మృత్తిక శాస్త్ర విభాగం నిర్వహించిన నేలల ఆరోగ్యం, పునర్జీవం,భూసార ఆవశ్యకతలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె రైతులకు భూసార సమస్యలపై అనేకమైన మెళకువలను తెలియజేశారు. జీవన ఎరువుల ఉపయో గాల గురించి భూమిలో పోషక యాజమాన్యం పచ్చిరొట్ట పైరుల ఆవశ్యకత గురించి డాక్టర్ ఏ.జే.సువర్ణ లత వివరించగా విభాగాధిపతి డాక్టర్ ఎం.లత మట్టి నమూనా సేకరణ విధానాలను వివరించారు.డాక్టర్ కే.హేమ,డాక్టర్ పి. మోహనరావు, డాక్టర్ కె.నాన్సీ జాస్మిన్ రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఏ.జె. సువర్ణ లత,ఏఈ ఎల్పి విద్యార్థులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జమ్ములపాలెం, రేటూరు, అప్పాపురం, కంకటపాలెం బాపట్ల నుంచి అనేకమంది రైతులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - కొమరోలు : మండల కేంద్రమైన కొమరోలులో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొమరోలు లోని మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహం వద్ద వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, తిరుమలరెడ్డి, చలిచీమల శ్రీనివాసచౌదరి, పులకుర్తి వెంకటేశ్వర్లు, అంబారపు సుబ్రమణ్యం, ఎ రామకృష్ణారెడ్డి, రమణ, గోపాలకృష్ణ, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పిసిపల్లి : మండలంలో గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీసీపల్లిలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎన్టీఆర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి, పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఆయా గ్రామాల తెదేపా నాయకులు పలు గ్రామాలలో సర్పంచులు జెండాలు ఎగరేసి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలను మాలలు వేసి నివాళులర్పించారు.

విశాలాంధ్ర - సంతనూతలపాడు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో స్థానిక మండల పార్టీ కార్యాలయంలో టిడిపి జెండాను ఆవిష్కరణ జరిగింది. అనంతరం బస్టాండ్ సెంటర్ లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశం మహోన్నతమైన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొడ్డు శంకర్ మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టి ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, మండల టిఎన్టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవి లత తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్దన్ చిట్టెం శెట్టి శ్రీనివాసరావు షేక్ మక్బుల్ చెరుకూరి సుబ్బారావు చెరుకూరి బోస్ ఎం బ్రహ్మయ్య గుంటూరు రంగనాయకులు మన్నం రంగనాయకమ్మ నల్లూరి గోపి నీలం భాస్కరరావు, నాగార్జున, మట్టా పోలిశెట్టి పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువులో పయ్యావుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పుల్లల చెరువులో టీడీపీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ పేదల కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీని ఇచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా సంక్షేమ పథకం అమలు చేస్తుంది అన్నారు . ఈ సందర్భంగా ముందుగా సెంటర్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూల మాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ ఎంపీటీసీ మేడికొండ రాధాకృష్ణ, నీటి సంఘం ప్రెసిడెంట్ కొలుకులూరు కుమార్ స్వామి, మాజీ పార్టీ అధ్యక్షులు మేడికొండ లక్ష్మీనారాయణ, మేడికొండ అనిల్ , మాజీ ఎంపిటి ఇదెమ్మ , కాయకు ఒకలు ఎల్లయ్య, బలిగుడు కృష్ణమూర్తి , బడిపాటి ఆంజనేయులు, అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - సీఎస్‌పురం : శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కోవిలంపాడు పంచాయతీలోని మిట్టపాలెం గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలవరపు గురవయ్య ,షేక్ రుసుం అహమ్మద్ బాషా ,కొమ్మినేని వెంకట్రావు, తలకట్ల కోటయ్య , చావా వెంకట సుబ్బయ్య,షేక్ మహబూబ్ బాషా ,షేక్ ఖలీల్ , సత్యం , రుసుం ఖాజావలీ ,చావా శ్రీనాథ్ వెంకటేశ్వర్లు , చావా శ్రీనివాసులు ,చావా రామయ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని గార్లదిన్నె గొట్ల గట్టు గ్రామాల్లో టిడిపి నాయకులు టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు .జై తెలుగుదేశం వర్ధిల్లాలి టిడిపి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏం బాబురావు, టిడిపి నాయకులు తాటి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ సుకుదేవ్ కుందూరు కాశిరెడ్డి జవ్వాజి భాషాపతి నాయుడు, పరిటాల సుబ్బయ్య ముివ్వా కాటమరాజు జవ్వాజి రమేష్ బాబు, స్థానికము వెంకటరెడ్డి సల్మాన్ పిచ్చయ్య ఆయాగ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దర్శి : 43 వసంతాల తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే పేదల పండగ రోజు, తెలుగోడు వెలుగెత్తిన రోజు. దర్శి నియోజకవర్గంలో శనివారం గ్రామ గ్రామాన తెలుగుదేశం జెండా ఎగిరింది. వాడవాడల ఉత్సవంలా పండుగ వాతావరణం లో టిడిపి ఆవిర్భావ దినోత్సవం మన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో మన ఈ పండుగను జరుపుకున్నాం. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలుచోట్ల తెలుగుదేశం జెండాలను ఎగురవేసి పండుగ వాతావరణం లో ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూపసుపు జెండా అంటే మనకు ఒక ఎమోషన్, తెలుగుదేశం అంటే ఒక భరోసా, తెలుగోడికి అండ పేదోడికి అండదండ. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోబాలు ఎదుర్కొన్నాం. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని నైజం మన పసుపు సైనికులైన కేడర్ కు మాత్రమే సాధ్యమన్నారు.కుల మతాలకతీతంగా దర్శిని మార్గదర్శిగా తీర్చిదిద్దుతానని... మళ్లి దర్శి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఎగిరేదాకా.. నిరంతరం దర్శి నియోజకవర్గ అభివృద్ధి, కార్యకర్తల క్షేమమే లక్ష్యం గా పనిచేస్తానని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా మాట ఇచ్చారు. ఈ కార్యక్రమం మాజీ శాసన సభ్యులునారపుశెట్టి పాపారావు, నారపుశెట్టి పిచ్చయ్య,హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కనిగిరి: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్ నందు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అనారోగ్య సమస్యలతో వివిధ ప్రైవేట్ ఆసుపత్రిలలో వైద్యం పొంది సీఎం సహాయనిది కోసం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకున్న 115 మంది లబ్ధిదారులకు రూ. 99.81 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. ఇప్పటి వరకు కనిగిరి నియోజకవర్గంలో 222 మందికి గాను రూ. 2.30 కోట్ల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసి ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారికి అండగా నిలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అభాగ్యుల జీవితాలకు సహాయకరంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుంది అన్నారు. ఒడాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులను గౌరవప్రదంగా సత్కరించడం జరిగింది. వచ్చే ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావును కలిసిన తాండ్ర

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసిన మాజీ సైనిక రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కమిటీ సభ్యులు మంగళగిరిలోని టీడీపీ సెంట్రల్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి దుశ్శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి సారి ఎన్నికల ద్వారా ఏర్పడిన రాష్ట్ర కమిటీ గురించి కొత్తగా ఏర్పడిన కమిటీ విధి విధానాల గురించి వివరించగా పల్లా శ్రీనివాసరావుకి తెలిపామన్నారు.130 సంఘాల మద్దతుతో ఒక రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పడటం సంతోషం అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావుతో పాటు ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్ గౌరవాధ్యక్షులు అన్నే రామారావులు మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన కమిటీతో అన్ని విషయాలలో ప్రభుత్వం తరఫున సంప్రదింపులు జరపటానికి సిద్ధంగా ఉంటామని తెలియజేసి, సంక్షిప్త సమాచారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకు రావటానికి అన్ని విషయాలతో ముందుకు రావాలని శ్రీనివాసరావు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేషన్ ట్రెజరర్ ఉమా మహేశ్వరరావు, సీనియర్ మాజీ సైనికులు కృష్ణారావు, శ్రీనివాసరావు, రుక్మాధరరావు పాల్గొన్నారు.

కనిగిరిని అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర - పామూరు : వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గంను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆయన ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ కనిగిరి వెనుకబాటు గురించి అసెంబ్లీలో ప్రస్తావించి మంత్రుల దృష్టికి తెచ్చాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు లకు స్వయంగా విన్నవించానన్నారు. కనిగిరి అభివృద్ధికి మొదటి మెట్టు రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ మంజూరు అన్నారు. ఏప్రిల్ రెండవ తేదీన 139 కోట్ల పెట్టుబడులతో పీసీ పల్లి మండలం దివాకరపురం వద్ద బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి లోకేష్ బాబు, రిలయన్స్ అధినేత అనంత అంబానీ లు భూమి పూజ చేయుటకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. బయోగ్యాస్ ప్లాంట్ పూర్తి అయితే వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్య క్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మోపాడు ప్రాజెక్టు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహ రావు చౌదరి, ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మండల మైనార్టీ కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మండల తెలుగు రైతు అధ్యక్షులు రమణయ్య, హరిబాబు, నరసింహారావు, హరీష్, పాల్గొన్నారు.

షడ్రుచుల సమ్మేళనం ఉగాది

విశాలాంధ్ర - పామూరు : మండల ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు నాయకులకు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు వారి తొలి పండుగ ఉగాది.షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ నూతన సంవత్సరంలో మీ అందరి జీవితాల్లో కొత్త ఆనం దోత్సహాలు నింపాలని, భగవంతుని కోరుకుంటున్నట్లు వెంకటేష్ తెలిపారు.

బడుగు బలహీన వర్గాల కోసమే టీడీపీ ఆవిర్భవించింది : ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని "అన్న క్యాంటీన్" వద్ద తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గోని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబాపూలే వంటి మహాశయులను స్ఫూర్తిగా తీసుకొని 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని కీ. శే. నందమూరి తారక రామారావు గారు స్థాపించారని రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా, బీసీలకు సముచిత స్థానం కల్పిస్తుందని నిన్నటి రోజు గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవీ బీసీలకు కేటాయించటమే అందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

విద్యార్థినికి సేవ సంకల్ప ట్రస్ట్ ఆర్థికసాయం

విశాలాంధ్ర - సంతనూతలపాడు : సంతనూతలపాడు గ్రామానికి చెందిన పేద జమల్లమూడి మాధురి అనే పేద విద్యార్థినికి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫీజు నిమిత్తం సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూతనిచ్చారు. జమల్లమూడి లలిత కుమార్తె మాధురి ఒంగోలులోని చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సందర్భంగా ఒంగోలు చైతన్య కళాశాల వారికి సేవా సంకల్పు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శనగల వెంకటరమణ, వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి బాలిక మాధురి విద్యాభివృద్ధి నిమిత్తం చైతన్య కళాశాల వారికి 12 వేల రూపాయలను ఫీజు నిమిత్తం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్పు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మద్ది మల్లికార్జునరావు ఒంగోలు చైతన్య కళాశాల డీన్ రామకృష్ణ ప్రిన్సిపాల్ వెంకయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనుల పర్యవేక్షణ

విశాలాంధ్ర - కనిగిరి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న నూతన భవన నిర్మాణ, మరమ్మతు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ (అభివృద్ధి కమిటీ సభ్యులు-పూర్వపు విద్యార్థి) అబ్దుల్ గఫార్ పర్యవేక్షించి కాంట్రాక్టర్, సూపర్వైజర్ షేక్ రసూల్ కు ఈ అభివృద్ధి కార్యక్రమం విద్యార్థుల యొక్క చదువులకు ముడిపడిన అంశమని, కావున కాంట్రాక్టర్లు చాలా నాణ్యతతో పాటు త్వరగా నిర్మాణములను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, అప్పటి శాసన సభ్యులు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి చొరవతో ఈ కళాశాలను ఎలాంటి కార్పస్ ఫండ్ చెల్లించకుండా మంజూరు చేశారన్నారు. అప్పుడు కళాశాలను తాత్కాలికంగా స్థానిక షెడ్లలో కళాశాల ప్రారంభించి తదుపరి అప్పటి అభివృద్ధి కమిటీ కృషి వలన సుమారు 16 ఎకరముల పొలమును కళాశాల పేరుతో కొనుగోలు చేసినట్లు తెలిపారు. అప్పటి మంత్రి కళా వెంకట్రావు శంకుస్థాపన చేసి నిర్మాణములు పూర్తి కాగానే కళాశాల ఈ ప్రాంతంలో మొదలుపెట్టారు. ఈ మధ్యకాలంలో ప్రస్తుత మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ భవన నిర్మాణ పనులను త్వరితంగా పూర్తి చేయాలన్నారు. భవనములు ఉపయోగంలోనికి వస్తే ఈ కళాశాలకు పూర్వపు వైభవం వస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె ఉషారాణి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - ముండ్లమూరు : ముండ్లమూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా బాలికల అభివృద్ధి అధికారి హేమలత సూచించారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్టాల్ ల్యాబ్ ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయని, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బాగా బోధిస్తున్నదా లేదా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవనోపాదుల సర్వేపై ఎన్యుమరేటర్లకు అవగాహన

విశాలాంధ్ర - ముండ్లమూరు : మహిళలకు జీవనోపాదుల సర్వే పట్ల అవగాహన కల్పించే సర్వే చేయడంపై శిక్షణ కార్యక్రమం స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఏపిఎం ఎం హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాదులు ఏర్పాటు చేసుకునేందుకు మరియు కుటుంబ అవసరాల కొరకు కావలసిన రుణ ప్రణాళిక ఏవిధంగా తయారు చేయాలో అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఆ యాప్‌లను డౌన్లోడ్ చేయించి గ్రూపుల వారీగా డేటా చేయించడం జరిగింది. వివో ఏలు ,సీసీలు గ్రామాల్లో గ్రామ సంఘం మీటింగ్ ఏర్పాటు చేసి రుణ ప్రణాళికల గురించి అందరికీ తెలియజేయాలన్నారు. ముండ్లమూరు, ఈదర, మారెళ్ళ, ఉల్లగల్లు క్లస్టర్ లోని స్వయం సహాయక సంఘాల ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ అధ్యక్షురాలు ఈ వెంకాయమ్మ, సీసీలు కె కోటేశ్వరరావు, కే రత్నకుమారి, అకౌంటెంట్ జి మార్తమ్మ, వివో ఏలు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవాలను ఆదివారం 10.30గంటల నుండి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ఎదురు గల ఎపిహెచ్ఆర్డి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఒక ప్రకటనలో తెలిపారు.ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పండుగ రోజు తెలుగుదనం ఉట్టిపడేలా ఆడిటోరియంను తీర్చిదిద్ది అలంకారాలను చేపట్టాలని జిల్లా ఉద్యానశాఖ, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. పంచాంగ శ్రవణానికి సంబంధించి పురోహితులను, పూజకు అవసరమైన వస్తు సామాగ్రిని సమకూర్చుకోవాలని, షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి తదితర అల్పాహార ఏర్పాట్లను చేయాలని దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, డిఆర్డిఏ పిడిను ఆదేశించినట్లు తెలిపారు.ఉగాది పురస్కారాల గ్రహీతలను ఎంపిక చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి,బీసీ సంక్షేమ శాఖ అధికారి,దేవాదాయశాఖ,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వేడుకలు జరిగే పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులతో పాటు తాగునీటి సదుపాయం, అతిథులు కూర్చోవడానికి పరుపులు తెల్లటి వస్త్రంతో ఏర్పాటు చేయాలని బాపట్ల,మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

ప్రోటోకాల్ ప్రకారం ఎవరు మిస్ కాకుండా ప్రజా ప్రతినిధులు,పుర ప్రముఖులను ఆహ్వానించాలని బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు.అందరూ అధికారు లతో సమన్వయం చేసుకొని కార్యక్రమం విజయ వంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

వేసవిలో నిరంతరం విద్యుత్‌ను అందించాలి

విశాలాంధ్ర - కనిగిరి : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శుక్రవారం కనిగిరి విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఎస్ సి కట్ట వెంకటేశ్వరరావుకి రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నగరంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ముందస్తుగా వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి ఆయన విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానికంగా ఎక్కడైతే లోఓల్టేజీ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ ఉమాకాంత్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలి

విశాలాంధ్ర - ముండ్లమూరు : ప్రతి మహిళ శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద శనివారం ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా అత్యవసర సమయాల్లో మహిళలకు తక్షణ సహాయం అందించడానికి ఉపయోగపడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బి వెంకటేశ్వర్లు. మహిళ కానిస్టేబుల్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలోని రేగుమానుపల్లి పంచాయతీలోని గుర్రాల మడుగు గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఎంపీడీవో ఈశ్వరమ్మ ఆకస్మిక తనిఖీచేసి, పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యా యులుకు ఆదేశించారు. సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తోటి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - పామూరు రూరల్ : అర్హులందరికీ పౌష్టికాహారం అందించి, ఆటపాటల ద్వారా చిన్నారులకు విద్య నేర్పించి అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. శనివారం మండలంలోని బొట్లగూడర్ సెక్టార్ అంగన్వాడిల సమావేశం సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ఎంపీడీవో బ్రహ్మయ్య మాట్లాడుతూ క్రమం తప్పకుండా బాలింతలకు గర్భిణీలకు చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. సమయపాలన పాటించి కేంద్రాలను నడపాలని సూచించారు.

జై భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జ్యోతి ప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా జై భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జంగం జ్యోతి ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. శని వారం బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్లో జరిగిన జై భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జంగం జ్యోతి ప్రసాద్‌ను, గౌరవ అధ్యక్షులుగా చేగుడి మరియదాసును, ఉపా ధ్యక్షులుగా బదుగు భరత్‌ను, ప్రధాన కార్యదర్శిగా జంగం దాసును, సహాయ కార్యదర్శిగా కోంద్రు శ్రీకాంత్, కోశాధికారిగా కత్తి రాజును, కార్యవర్గ సభ్యు లుగా కుమ్మరి కుంట రవికుమార్, దండమూడి మరియదాసు, కోంద్రు సురేష్, పాలెంరాజులను సభ్యులు ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు జంగా జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాగిత ప్రశాంత్, కాగిత స్టాలిన్, రాజా అంబేద్కర్, సువర్ణ, బదుగు కృష్ణ, ఆనంద్, బాబు, బిజిలి పాల్గొన్నారు.

తీరంలో గల్లంతయిన ఇరువురిని కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్లలోని సూర్యలంక సముద్ర తీరంలో స్నానాలు ఆచరిస్తూ అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోతున్న ఇద్దరు యాత్రి కుల ప్రాణాలను శనివారం సూర్య లంక అవుట్ పోస్ట్, మెరైన్ పోలీస్ సిబ్బంది,గజ ఈతగాళ్లు కాపాడారు. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన 120 మంది ముత్యాలమ్మ తిరునాళ్ళ సందర్భంగా శనివారం సూర్యలంక సముద్ర తీరానికి వచ్చి స్నానాలు ఆచరి స్తున్నారు. సాయంత్రం సుమారు 4:15 గంటల సమయంలో ఒక్కసారిగా వచ్చిన భారీ అలల తాకిడికి 45 సంవత్సరాలు వయస్సు గల ఖేతవత్ చిన్నా,35 సంవత్సరాలు వయస్సు గల నల్వావత్ శ్రీనులు సముద్రంలోకి కొట్టుకుపోతూ అహకారాలు చేస్తుండడంతో సూర్యలంక అవుట్ పోస్ట్ విధుల లో ఉన్న పోలీస్ సిబ్బంది, మెరైన్ పోలీసులు,గజ ఈతగాళ్లు వెంటనే అప్రమత్తమై వేగంగా స్పందించారు. తమ ప్రాణాలు సైతం లెక్కజేయకుండా సముద్రంలోకి వెళ్లి ఇద్దరు యాత్రికులను ఒడ్డుకు తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందజేసి వారి ప్రాణాలు కాపాడారు. సూర్యలంక బీచ్‌లో యాత్రికుల రక్షణ పరంగా పటిష్ట చర్యలు తీసుకున్న జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. యాత్రికుల ప్రాణాలను కాపాడిన సూర్యలంక మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాసరావు,కానిస్టేబుల్స్ నాగార్జున,అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పోతురాజు, హోంగార్డులు నరసింహమూర్తి , నాగరాజు, వెంకట నారాయణ, గజ ఈతగాళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

ఎస్పీ దామోదర్ ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ దామోదర్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ నూతన తెలుగు సంవత్సరాదిలో జిల్లా ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని, ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ప్రశాంత జీవనం గడపాలని ఆకాంక్షించారు. ఉగాది పచ్చడిలో షడ్రుచుల వలె మన జీవితంలో కష్టసుఖాలు, మంచి చెడులు, లాభనష్టాలు ఉంటాయని, వాటన్నిటినీ సంయమనంతో స్వీకరిస్తూ జీవితంలో ముందుకు సాగాలని, ఉగాది పండుగను బంధుమిత్రులతో సాంప్రదాయబద్ధంగా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

విశాలాంధ్ర- చీమకుర్తి: ప్రవీణ్ కుమార్ పగడాలగ డెత్ విషయం పోలీసులు పరిగణలోకి తీసుకొని విచా రణ వేగవంతం చేయాలని కోరుతూ కోవూరు టోల్గేట్టు ముందు ఆయన పై దాడి జరిగినట్టు అనుమానిస్తున్నారని, టోల్గేట్ మధ్య ఉన్న దాదాపు 8 సీసీ కెమెరాలు ఫుల్ ఫుటేజీ టైం తో పాటు వెంటనే రిలీజ్ చేయాలని, పెట్రోల్ బంక్ ముందు బైక్ పడిపోయిన తర్వాత ఎవరైనా ఆయనపై దాడి చేసి చంపారేమో అనుమానాలు మాకు బలపడుతున్నాయని ప్రవీణ్ కుమార్ మరణం పట్ల సమగ్ర విచారణ జరిపి కుటుంబంకి న్యాయం జరపాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాలెం బాబు చీమకుర్తి మండల మెజిస్ట్రేట్ మండల రెవెన్యూ అధికారి బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు.

జిల్లాలో ముమ్మర తనిఖీలు చేపట్టాలి

ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాలో అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగడా నికి అవకాశం ఉన్న ప్రదేశాలను తరచు తనిఖీ చేస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నామ్ హైవే పరిసర ప్రాంతాలలో నిరుప యోగంగా ఉన్న భవనాలు, వెంచర్లు ఇతర నిర్మాను ష్యమైన ప్రదేశాలను అద్దంకి పట్టణ సిఐ సుబ్బరాజు వారి సిబ్బందితో, కొరిశపాడు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో హైవే పరిస రాలలో ఉన్న నిర్మా నుష్యమైన ప్రదేశాలను అద్దంకి సర్కిల్ సిఐ మల్లి ఖార్జున వారి సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన మైన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా ఉండే ప్రదే శాలను గుర్తించామని, ఆ ప్రదేశాలను పోలీసులు తరచూ తనిఖీ చేస్తూ ఉంటారన్నారు. జాతీ య రహదారుల పక్కన ఉండే ప్రదేశాలు, నిరుప యోగంగా ఉన్న భవనాలు, వెంచర్లు ఇతర ప్రదేశా లలో అసాం ఘిక కార్యకలాపాలు జరిగే అవ కాశం ఉందన్నారు. బహిరంగంగా మద్యం సేవించ డం, ఇతర అసాంఘిక చట్ట వ్యతి రేక కార్యకలాపా లకు పాల్పడడా నికి అవకాశం వున్న ప్రదేశాలలో డ్రోన్ కెమెరా లతో నిఘా పెట్టి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అసాంఘిక కార్యకలా పాలు జరుగుతునట్లు గుర్తించిన వెం టనే సంబం ధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓకు (లేదా) టోల్ ఫ్రీ నెంబ ర్లు 100/112లకు చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర - రేపల్లె : వివిధ అభివృద్ధి పనులకు రూ.ఒక కోటి 17 లక్షల 30 వేలు నిధులు ఖర్చు చేస్తూ రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్పర్సన్ కట్టమంగ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు సమావేశం లో ప్రస్తావించారు. పురపాలక సంఘ పరిధిలో 2025-26 సంవత్సరానికి మునిసిపల్ సరిహద్దు ల్లోని రోడ్డు మార్గంలో మైనేని సీతారామయ్య మార్కెట్ ఆశీలు వసూలు చేసుకుని హక్కు మది వాడ శ్రీనివాసరావు కల్పిస్తూ ఏప్రిల్ ఒకటి నుండి 2026 మార్చి 31 వరకు కల్పిస్తూ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. సంబంధించిన 2025-26 సంవ త్సరానికి మునిసిపల్ కబేలా ఆశీలు,వసూలు చేసు కునే హక్కును షేక్ హీనా కౌసర్‌లకు అధికారం కలిపిస్తూ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. 2025-26 సంవత్సరానికి విక్టోరియా సత్రం కింద పొలము విశ్వేశ్వర గ్రామ పొలము 13 సెంట్లు ఫల సాయం అనుభవించు హక్కును పొందుటకు నిర్వ హించిన బహిరంగ వేలంలో ఎక్కువ మొత్తం ఎం మహేశ్వరరావు వేలంపాట పాడినందున వసూలు చేసుకునే హక్కుకల్పిస్తూ కౌన్సిల్ సభ్యులు ఆమో దించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనానికి రంగులు వేసేందుకు జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన రూ.29 లక్షల గ్రాంట్‌ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో ఎజెండాలో 20 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమో దించారు. ఈ సమావేశంలో గుప్తా,మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, డిఈ మధుసూదన్ రావు, ఏఈలు రోహిణి, జాన్ శామ్యూల్, మేనేజర్ శివప్రసాద్, మున్సిపల్ ఆర్వో రత్నాంజలి, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమగ్రాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

విశాలాంధ్ర - నిజాంపట్నం : విద్యార్థులు సమగ్రాభివృద్ధి చెందటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధి కారులు ఆర్.శోభాచంద్, జి.శేషు గోపాలం అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం మండలంలోని ప్రజ్ఞం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యా య, విద్యార్థుల హాజరు పట్టీలు మిడ్ డే మిల్స్ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వారు మాట్లా డుతూ ఉపాధ్యాయులు గ్రామంలో తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు కృషి చేయాలని చెప్పారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులను ప్రిపేర్ చేయాలని వారు సూచించారు. వేసవికాలం దృష్ట్యా విద్యార్థులకు పాఠశాలలో మంచినీటిని అందుబాటులో ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఏడుకొండలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ గడువు పొడిగింపు

విశాలాంధ్ర - అద్దంకి : తెల్ల రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ గడువు ప్రభుత్వం పొడిగించిందని తహసిల్దార్ శ్రీచరణ్ తెలిపారు. తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం తెల్లరేషన్ కార్డుదారులకు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని నిబంధన పెట్టిందన్నారు. కార్డులో ఎంతమంది సభ్యులు ఉంటే అంతమంది ఈకేవైసీ చేయిం చుకోవాలన్నారు. దీనికి సంబంధించి ఈనెల 31వరకు గడువు ఉండగా ప్రభుత్వం ఏప్రిల్ నెలాఖరు వరకు పొడి గించిందని తెలిపారు. రేషన్ డీలర్లు,ఎండియు ఆపరేటర్లు రేషన్ కార్డుదారుల ఇళ్లకు వచ్చి ఈకేవైసీ నమోదు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పాస్టర్ ప్రవీణ్ మృతి విషయంలో క్రైస్తవ సమాజాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న బాపట్ల మండ లానికి చెందిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని బాపట్ల డిఎస్పి రామాంజనేయులుకి దళిత సం ఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ యువ జన సంఘం,జైభీమ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు సోష ల్ మీడియాలో క్రైస్తవులను కించపర్చే విధంగా పెడు తున్న పోస్టులపై శనివారం 9491470321 అనే మెబైల్ నంబర్ నుంచి ఆంధ్ర రాష్ట్ర వార్తలు అనే వాట్సప్ గ్రూపులో పాస్టర్ ప్రవీణ్ మృతిపై అసభ్యకరంగా,క్రైస్తవుల మనోభావాలు కించపర్చేలా శ్రావణ అనే వ్యక్తి పోస్టు పెట్టారని తెలిపారు. ఇది చాలా సున్నితమైన అంశంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి సైతం ఈ విషయాలపై ఎలాంటి వాక్యలు చేయొద్దని ఇటీవల ప్రజల్ని కోరామని, అయినప్పటికీ సదరు వ్యక్తి ప్లాస్టర్ ప్రవీణ్‌ను ఫుల్‌గా తాగినట్లు బండి కూడా పాము తిరిగి నట్లు తిప్పుతూ నడుపుతున్నాడని వాట్సాఫ్ గ్రూప్‌లో ఫోస్ట్ పెట్టా డని తెలిపారు. కేసును తప్పుదోవ పట్టించడం యావత్ క్రైస్తవ సమాజాన్ని పాస్టర్లను కించపర్చేలా సోషల్ మీడియాలో పోస్టు చేశాడని ఇతనిపై, కేసు నమోదు చేయాలని డీఎస్పీ రామాంజనే యులని కోరారు. చర్యలు తీసుకోకుంటే బాపట్లలో కులాలు, మ తాలమధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు.